# పేడకలి

నాకు ఒంటరిగా రైలుప్రయాణం అంటే సరదా. నిజానికి ఎవరికిష్టంగాదు గనుక! ఏ బాదరబందీ లేకుండా ఒంటరిగా పోతూన్నప్పుడు ఎంతదూరమైనా, ఎలాగైనా పోవచ్చు. ఆవేళే నా పరీక్షలైపోయాయి. రెండురోజులపాటు టౌనులో ఉన్న సినిమా హాళ్లు, హోటళ్ళు పరామర్శించి, ఆ తర్వాత రాత్రి పదిగంటల పాసింజర్లో నెమ్మదిగా బయలుదేరా. ఆ పాసింజరు నిడదవోలు పోయేసరికి తెల్లారుతుంది. ఈలోగా నిద్రపోవచ్చు తప్పిగా. నేను రైల్లోకెక్కేసరికి అందులో ఒక్క పిట్టకూడా లేదు. బరానీ చెత్త, వేరుశెనగ తొక్కలూ ఇచ్చిన ఆహ్వానాన్నందుకుని అందులోపడ్డా. బెంచీలనిండా అరంగుళం దళసరిని ఒక మట్టి విడత ఉంది.

రైల్లో ప్రయాణంచేసేటప్పుడు ఎన్నో కథలు జరుగుతూంటాయిట. నేనలాంటివి చాలా చదివా. 'డిటెక్టివ్' కథలు వదిలేయండి. ఈ రైల్లో పోతూండగా, నే ఒక అబ్బాయి—ఉతనే ఇంజనీరింగో చదువుతూంటాడు—ఒక కాలేజీ అమ్మాయి కలుసుకుంటారు. తప్పకుండా ఈ అమ్మాయి ఆ అబ్బాయికి ఏవంక చుట్టమో అయి ఉంటుంది. మొదట్లో కాసేపిద్దరూ దెబ్బలాడుకుని, ఆ తర్వాత ప్రేమించుకొని ఆఖర్న ఇంటికిపోయి పెళ్ళి వగైరా కానిస్తారు. ఇదే మోడల్లో ఒకలక్ష కథలు చదివా. ఇప్పటికి వాల్తేరు, నరసాపురాల మధ్య ఒకడజనుసార్లయినా తిరిగా, మిగతా చోట్లకి తిరగడం అలా ఉంచి. ఒక్కసారైనా ముచ్చుకి ఏ అమ్మాయీ నాకు తగల్లేదుగద! పోనీ పెళ్ళిమాట అలా ఉంచి, అసలే కాలేజీ అమ్మాయీ నేనున్న కంపార్ట్మెంటులో కెక్కలేదు. ఒకసారి నే నెక్కిన పెట్టెలోకి పోలీసులు దొంగల్ని ఎస్కార్ట్ చేస్తూ తగిలారు. ఇంకో పెట్టె మొహం మరెవ్వరూ చూడలేదు. ఇలాగే అన్నిసార్లూ ఏవో అవాంతరాలు వచ్చి పడేవి. నేనొక్కణ్ణే పెట్టెలో కెక్కిన తర్వాత నాకీ ఆలోచనలన్నీ బుర్రలో మెదిలాయి. ఈసారైనా ఒక అమ్మాయి కనబడి, నా కెదురుగానో పక్కగానో కూర్చుని...అనిపించింది. జనతాలో చాలా మంది పోతారుగాని, ఈ పాసింజరు మొహం ఎవరూ చూడరు. తొమ్మిదిగంటలతర్వాత మెలకువగా ఉండడం ఏకోశానా అలవాటులేని నాకు ఆవలింతలు పరంపరగా రావడం మొదలుపెట్టాయి. ఇక తప్పదని బెర్తు మీద హోల్డాలు పరిచి పైకెక్కాను.

స్టేషన్ను విడుస్తూ రైలు కూసింది—ప్రియుని ఎడబాటు సహించలేక, విడిపోతూన్న జవరాలి నిట్టూర్పులా. కాసేపు పెట్టె అంతా కలియజూచాను. ఒక అమ్మాయి మాత్రమే ఉంది పెట్టెలో. ఆ అమ్మాయి చాలా మోడర్న్గా ఉంది. బహుశా ఏ కాలేజీ అమ్మాయో అయి ఉండొచ్చు. ఆ సమయంలో వర్ణనచేయగల కవితాశక్తి లేనందుకు విచారించా. ఆ అమ్మాయి ఓ మూలగా కూర్చుని కిటికీలోంచి బయటికి చూస్తోంది. మధ్య మధ్య తనవాడి చూపులు నా పైకి కూడా విసురుతూండేది. బహుశా ఆ అమ్మాయికి కూడా తెలిసే ఉంటుంది. ఇక్కడ నాలాటి ఒక కాలేజీ అబ్బాయి ఒంటరిగా తనలాంటి అమ్మాయి కోసం కాచు కూర్చుంటాడని.

**డి. హనుమంతరావు**

నేను నెమ్మదిగా క్రిందికి దిగి ఆ అమ్మాయి కెదురుగ్గా కూర్చున్నా. ఆ అమ్మాయి కొంచెం చలించినట్టు కనబడింది. నేనేదో మాట్లాడదామనుకున్నాను. కాని ఎట్లా ఉపక్రమించాలో తెలియటం లేదు. "ఓ సుందరాంగీ! నీ వాలకము నా గుండెల్లో గాలము వేయుచున్నది" అని అల్ట్రా మోడర్న్గా అందామా, అనుకుంటూనే "ఆ పేపరిలా ఇస్తారూ" అన్నా ప్రక్కనున్న "హిందూ" చూపించి. ఆ అమ్మాయి ఇచ్చింది. ఆ పేపరు తీసుకు చదువుతున్నా నన్నమాటేగాని ఒక్క అక్షరం బుర్రలో కెక్కడం లేదు. హేమర్ షెల్డ్, మాక్మిలన్; ఐక్, నాజర్, డల్లెస్—వీళ్లందరి పేర్లూ, అసమం పదిచోట్లయినా ప్రతిరోజూ కనబడుతూనే ఉంటాయి. పని లేకపోతే సరి, తిని కూర్చోలేక అనిపించింది. మరికొంతకాలం గడిచింది.

"మీ రెక్కడికి పోతారు?" అడిగిందామె ఆంగ్లంలో.

"నిడదవోలులో దిగుతా, ఇంకా పైకి పోవాలనుకోండి, మీరు?"

"రాజమండ్రీ"

ఆ తర్వాత ఆమే నన్ను సంభాషణలోకి దించింది. నాకోమూల భయంగానే ఉంది ఏమిటీ ఉపక్రమణ బాగాలేదే అని. అసలు సవ్యంగా పోయేటట్టయితే ముందేదో చిన్న కయ్యం రావాలి. కొంతసేపు దానిమీద వాగ్యుద్ధం చేయాలి. ఆతర్వాత జరగాల్సిందంతా ఒక నిర్దిష్ట ప్రణాళికగా ఉంటుందనే భావం నాలో కరుడుగట్టుకుపోయింది, ఇన్ని సినిమాలు, కథలు గ్రహించిన తర్వాత. కాని ఇదేదైనా నవీన పద్ధతేమో ప్రేమకి అనుకున్నా. ఆమె ఊరికే వాగుతోంది.

"హంగరీగురించి మీ ఐడియా ఏమిటి?"

చచ్చాంరా బాబూ, పొలిటిక్స్! దానికీ మనకీ ఆమడదూరం! అయినా చదువుకొనేటప్పుడు చదువే గాని ఇతర వ్యాపృత్తులేమీ ఉండగూడదని మనదేశనాయకులంతా ఏకఘోషగా కంఠశోషపడుతున్నారే! వంటపొయ్యిని జేరే అబల కెందుకీ బయటిగొడవ అనిపించింది. మళ్ళీ "ఏమిటీ మధ్యయుగపు మనోభావాలు?" అని 'తనలో' అనుకొని 'ప్రకాశంగా', "ఆఁ ఎటువేపైనా మాట్లాడొచ్చులెండి! వాళ్ళదగ్గర వీళ్లదగ్గర కూడా కొంతరీజన్ అనేది ఉండకపోదు" అన్నా. ఇంకొఏమో మాట్లాడతాననుకొని ఉంటుంది, ఇంకా అలాగే వింటూన్నట్టు కూర్చుంది ఆమె. మళ్ళీ ఆమే "కేరళలో కమ్యూనిస్టు ప్రభుత్వం నిలుస్తుందంటారా?" అని అడిగింది.

ఆక్షణంలో నేను లైబ్రరీ కెన్నిసార్లు వెళ్ళినా ఏ వనితాలోకమో, ప్రమదావనమో


## అతిమూత్రవ్యాధి నెమ్మదించును

మూత్రంలో చక్కెరపోవటం అతిమూత్రవ్యాధి (DIABETES) అంటారు. ఇది ఎంత ఉపద్రవకరమైన వ్యాధి అంటే. దీని పాలబడినవారు ఆరోజుకారోజు మృత్యువుకు ఆసన్నమౌతుంటారు ఈజబ్బు లక్షణాలలో ముఖ్యమైనవి ఎక్కువగా దాహం, ఆకలి. తరచుగా చక్కెరతోగాని, లేక చక్కెరలేకుండగాని మూత్రం బయలు వెడలటము, దురద మొదలైనవి. వీనస్ ఫారమ్ అనేక సంవత్సరముల పరిశోధనల ఫలితంగా తయారుకాబడినది. దీన్ని వాడటంవల్ల వేనకు వేల మందిమృత్యుముఖమునుండి బయటపడ్డారు దీన్ని వాడితే రెండవలేక మూడవ రోజునుండేమూత్రంలోచక్కెర తగ్గించి అత్యధిక మూత్రంకూడా నివారిస్తుంది మూడురోజుల తర్వాత మీకు బాగా తేలిక ఇస్తుంది దీనికి పత్యంలేదు. ఇన్జెక్షన్లు అవసరం లేదు. వివరములు గల ఇంగ్లీషు కరపత్రానికి వ్రాయండి. ఉచితంగా పంపెదము.

50 బిళ్లల బుడ్డి ఖరీదు రు. 6-12-0 లు. ప్యాకింగు పోస్టేజి ఉచితము.

Venus Research Laboratory(A,P.W)
P. O. Box No. 587, Calcutta.

చదవడగాని, వార్తాపత్రిక లేమీ చదవక-
పోయినందుకు నన్ను నేనే నిందించుకొన్నాను. ఆఖరికి "ఏమోలెండి! చెప్పలేం!" అని చప్పరించాను.

ఇంక ఇలాగే ఉంటే ఏ ఐసెన్‌హోవర్ పథకం గురించో, సాజర్ ప్రణాళిక గురించో అడుగుతుందేమోనని ప్రసంగం మార్చేశా.

"మగవాళ్లు స్త్రీల సమస్యల గురించి వ్రాయడం ఎలా ఉంటుందంటారు?" బహుశా ఈ ప్రశ్న వేస్తానని ఆమె అనుకుని ఉండదు. కొనసేపలా నిర్ఘాంతపోయినట్టు చూసింది నాకేసి. ఆతర్వాత,

"భేషుగ్గా ఉంటుంది, కాకపోయినా స్త్రీలగురించి స్త్రీలే స్వంతడబ్బా వాయించుకుంటే ఏం బాగుంటుంది చెప్పండి" అందామె.

నిజమే ననిపించింది నాకూను. అందుకే గాబోలు మనపత్రికలవాళ్లు ఆడపేరుతో వున్న మగ కథానికల్ని మాత్రమే ప్రచురిస్తారనుకున్నా. మా వాడొకడు ఒక స్త్రీల ప్రత్యేక శీర్షికకు స్త్రీల సమస్యల్ని గురించి ఆడదాని పేరుతో అచ్చం ఆడదానిలాగా వ్రాసిన ఒక వ్యాసం ప్రచురణ అయిన విషయాన్ని జ్ఞాపకం తెచ్చుకుంటూ. ఇలా కొంతసేపు గడిచింది. ఇంతలోకే ఆమె కిటికీలోంచి ఏదో బయటికి చూడాలనే వంకతో నెమ్మదిగా ఇటుప్రక్కకి వాలి నా ప్రక్క జేరింది. నా గుండె బేజారెత్తింది. నెమ్మదిగ కొస్త నిలద్రొక్కుకున్నా.

"నేను వంటరిగా ఉంటానేమో ననుకున్నాను—మీరు నాకు కొస్త తోడుగా ఉన్నారు" అందామె.

"అబ్బే దానికేంలెండి" అన్నా కొంచెం మామూలుగా.

కొనసేపు పోయినతర్వాత నెమ్మదిగా ఆమె ఒక ఆవలింత ఆవలించి నా ప్రక్కన చేరబడి నిద్రపోయింది. అలాగే కూర్చున్నాను.

ఆమె ముఖంకేసి చూశాను. నిద్రపోతున్నట్టనిపించింది. గవర్నమెంటు క్రొవ్వొత్తి దీపాలే మెరుగనిపించే రైలుబల్బుల కాంతిలో ఆమె "బూడిదరంగు" శరీరం చవితి చంద్రునిలాగా ప్రకాశిస్తోంది.

నా ఆశయం నేటికి సిద్ధించింది. ఈమె ఎవ్వరో బహువిద్యా పారంగతురాలయి ఉండాలి; లేకుంటే ఇంత ముగ్ధగా తనస్నిగ్ధ సుకుమార ప్రణయాన్ని శరదృతువులోని వెన్నెలలాగా నాపై పరచి...అనుకున్నా. ఇలాగే ఏవేవో మధుర స్వప్నాలని ఊహించుకుంటూంటే ఎలా వచ్చేసిందో నిద్రాదేవి నన్ను నెమ్మదిగా తనవళ్ళోకి లాక్కున్నది.

నాకు తిరిగి మెలకువ వచ్చేసరికి ఆ అమ్మాయి లేదు. దిగిపోయిందా అనుకోడానికి రైలింకా రాజమండ్రి చేరనేలేదు. ఇంతలో నాజేబు తేలికయినటు గ్రహించాను. పోస్టలు డిపాజిట్టు రిఖండు వంద రూపాయలూ, టిక్కట్టూ, పెన్నూ, గోవిందా, గోవింద! ఎంతమోసం, అందుకే అంత కమ్మగా మాట్లాడింది. ఆడవాళ్ళు ఎంత నిగూఢస్వభావులు! బలే టోపీలో పడ్డానే అనుకున్నా! అసలు మొదట్లోనే అనిపించింది ఆమె వాలకం, ప్రవర్తన సరిగ్గా లేవని. బహుశా ఆమె వాల్తేరులో నేను ఒక్కణ్ణే ఈ పెట్టెలో ఎక్కడం, జేబు బరువుగాఉండడం గమనించి ఉంటుంది. ఈ సదవకాశాన్ని జారవిడుచుకో కూడదనుకొని నెమ్మదిగా ఇందులోకెక్కి, నా మనోదౌర్బల్యంపైన గటిదెబ్బ తీసింది. నా జేబు తేలికై గుండె బరువైంది. ఇలాంటివాళ్లు కూడా ఉంటారని ఏ కథలోనూ చదవనైనా లేదే! ఎంత తెగువ ఈ మగువకి అని ఒకే విధంగా ఆశ్చర్యపడ్డా.

* * *

గమ్మున మెలకువ వచ్చింది. జేబు తడిమాను. పర్సు, పెన్నూ, టికెట్టూ ఉండనే ఉన్నాయి; జేబు బరువుగానే ఉండి, గుండె తేలికయింది. జరిగిం దర్థం చేసుకోవటానికి ఆట్టేసమయం పట్టలేదు. పెట్టె అంతా కలయజూచాను. ఎవరో అంతా అమాయకపు పల్లెటూరి జనమే ఉన్నది ఈసారి కూడా. అమ్మాయన్న మాటేలేదు. "ఏ వూరబ్బాయి వచ్చేది" అని ప్రక్కనున్న వాణ్ణడిగా.

"తాడేపల్లి గూడెం."

"అమ్మో!" అని క్రిందికురికే టైడింగ్ కట్టేంతలో రైలు ప్లాటుఫారంమీద వుంది. అమాంతం క్రిందకు దూకి, టికెట్ కలెక్టరుకు ఎక్సెస్ చెల్లించి, నిడదవోలు వెళ్లే కార్ష్టాండువైపు నడిచాను. ★


